# ద్వితీయోపదేశ కాండము 14వ అధ్యాయము

## తినదగిన జంతువులు, తినరానివి

1 మీరు మీ దేవుడైన యెహోవాకు బిడ్డలు గనుక చనిపోయిన వాడెవనిని బట్టి మిమ్మును మీరు కోసికొనకూడదు, మీ కను
బొమ్మల మధ్య బోడిచేసికొనకూడదు. 2 ఏలయనగా నీ దేవుడైన యెహోవాకు నీవు ప్రతిష్ఠిత జనము. మరియు యెహోవా భూమి మీద
నున్న సమస్త జనములలో విశేషముగా తనకు స్వకీయజనమగునట్లు నిన్ను ఏర్పరచుకొనెను. 3 నీవు హేయమైనదేదియు తినకూడదు.
మీరు తినదగిన జంతువులు ఏవేవనగా 4 ఎద్దు, గొఱ్ఱెపిల్ల, మేకపిల్ల, దుప్పి ఎఱ్ఱచిన్నజింక, 5 దుప్పి, కారుమేక, కారుజింక, లేడి
కొండగొఱ్ఱె అనునవే. 6 జంతువులలో రెండు డెక్కలు గలదై నెమరువేయు జంతువును తినవచ్చును. 7 నెమరువేయువాటిలోనిదే కాని
రెండు డెక్కలుగల వాటిలోనిదేకాని నెమరువేసి ఒంటిడెక్కగల ఒంటె, కుందేలు, పొట్టి కుందేలు అనువాటిని తినకూడదు. అవి మీకు
హేయములు. 8 మరియు పంది రెండు డెక్కలు గలదైనను నెమరువేయదు గనుక అది మీకు హేయము, వాటి మాంసము తినకూడదు,
వాటి కళేబరములను ముట్టకూడదు. 9 నీవు నివసించు వాటన్నిటిలో మీరు వేటిని తినవచ్చుననగా, రెక్కలు పొలుసులుగల వాటినన్నిటిని
తినవచ్చును. 10 రెక్కలు పొలుసులు లేనిదానిని మీరు తినకూడదు అది మీకు హేయము. 11 పవిత్రమైన ప్రతి పక్షిని మీరు తిన
వచ్చును. 12 మీరు తినరానివి ఏవనగా 13 – పక్షిరాజు, పెద్దబోరువ, క్రౌంచుపక్షి, పిల్లిగద్ద, గద్ద, తెల్లగద్ద, 14 ప్రతివిధమైన కాకి,
15 నిప్పుకోడి, కపిరిగాడు, కోకిల, ప్రతివిధమైన డేగ 16 పైడికంటె, గుడ్లగూబ, హంస, 17 గూడబాతు, తెల్లబందు, 18 చెరువు కాకి,
చీకుబాతు, సారసపక్షి, ప్రతివిధమైన సంకుబుడికొంగ, కొంగ కుకుడుగువ్వ, గబ్బిలము అనునవి. 19 ఎగురు ప్రతి పురుగు మీకు
హేయము; వాటిని తినకూడదు. 20 పవిత్రమైన ప్రతి పక్షిని తినవచ్చును. 21 చచ్చినదానిని మీరు తినకూడదు. నీ యింట నున్న
పరదేశికి దానిని ఇయ్యవచ్చును. వాడు దానిని తినవచ్చును; లేక అన్యునికి దాని అమ్మవచ్చును; ఏలయనగా నీ దేవుడైన యెహోవాకు
నీవు ప్రతిష్ఠిత జనము. మేకపిల్లను దాని తల్లిపాలతో వండకూడదు.

**Deuteronomy 14** ***The Israelites to distinguish themselves from other nations.*** 14:1 Ye *are*
the children of the LORD your God: ye shall not cut yourselves, nor make any baldness between your eyes for the dead. 14:2 for
thou *art* an holy people unto the LORD thy God, and the LORD hath chosen thee to be a peculiar people unto himself, above all
the nations that *are* upon the earth. 14:3 Thou shalt not eat any abominable thing. 14:4 These *are* the beasts which ye shall eat:
the ox, the sheep, and the goat, 14:5 The hart, and the roebuck, and the fallow deer, and the wild goat, and the pygarg, and the
wild ox, and the chamois. 14:6 And every beast that parteth the hoof, and cleaveth the cleft into two claws, *and* cheweth the cud
among the beasts, that ye shall eat. 14:7 Nevertheless these ye shall not eat of them that chew the cud, or of them that divide the
cloven hoof; *as* the camel, and the hare, and the coney: for they chew the cud, but divide not the hoof; *therefore* they *are* unclean
unto you. 14:8 And the swine, because it divideth the hoof, yet cheweth not the cud, it is unclean unto you: ye shall not eat of
their flesh, nor touch their dead carcase. 14:9 These ye shall eat of all that *are* in the waters: all that have fins and scales shall ye
eat: 14:10 And whatsoever hath not fins and scales ye may not eat; it *is* unclean unto you. 14:11 *Of* all clean birds ye shall eat.
14:12 But these *are they* of which ye shall not eat: the eagle, and ossifrage, and the ospray, 14:13 And the glede, and the kite, and
the vulture after his kind, 14:14 And every raven after his kind, 14:15 And the owl, and the night hawk, and the cuckow, and the
hawk after his kind, 14:16 The little owl, and the great owl, and the swan, 14:17 And the pelican, and the gier eagle, and the
cormorant, 14:18 And the stork, and the heron after her kind, and the lapwing, and the bat. 14:19 And every creeping thing that
flieth *is* unclean unto you: they shall not be eaten. 14:20 *But of* all clean fowls ye may eat. 14:21 Ye shall not eat *of* any thing that
dieth of itself: thou shalt give it unto the stranger that *is* in thy gates, that he may eat it; or thou mayest sell it unto an alien: for
thou *art* an holy people unto the LORD thy God. Thou shalt not seethe a kid in his mother's milk.

## దశమభాగములు

22 ప్రతి సంవత్సరమున నీ విత్తనముల పంటలో దశమభాగమును అవశ్యముగా వేరుపరచవలెను. 23 నీ దినములన్నిటిలో
నీ దేవుడైన యెహోవాకు నీవు భయపడ నేర్చుకొనునట్లు నీ దేవుడైన యెహోవా తన నామమునకు నివాసస్థానముగా ఏర్పరచుకొను
స్థలమున ఆయన సన్నిధిని నీ పంటలోగాని, నీ ద్రాక్షారసములోగాని నీ నూనెలోగాని పదియవ వంతును, నీ పశువులలోగాని గొఱ్ఱె
మేకలలోగాని తొలిచూలు వాటిని తినవలెను. 24 మార్గము దీర్ఘముగానున్నందున, అనగా యెహోవా తన నామమునకు నివాసస్థానముగా
ఏర్పరచుకొను స్థలము మిక్కిలి దూరముగా నున్నందున, అనగా యెహోవా తన నామమునకు నివాస స్థానముగా ఏర్పరచుకొను స్థలము
మిక్కిలి దూరముగా నున్నందున, నీవు వాటిని మోయలేనియెడల నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించునప్పుడు, వాటిని వెండికి
మార్చి ఆ వెండిని చేత పట్టుకొని, 25 నీ దేవుడైన యెహోవా యేర్పరచుకొను స్థలమునకు వెళ్లి నీవు కోరుదేనికైనను, 26 ఎద్దులకేమి
గొఱ్ఱెలకేమి ద్రాక్షారసమునకేమి మద్యమునకేమి నీవు కోరుదానికి ఆ వెండినిచ్చి, అక్కడ నీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి,

నీవును నీ యింటివారును నీ యింటనుండు లేవీయులును సంతోషింపవలెను. 27 లేవీయులను విడువకూడదు; నీ మధ్యను వారికి
పాలైనను స్వాస్థ్యమైనను లేదు. 28 నీ దేవుడైన యెహోవా నీవు చేయు నీ చేతిపని అంతటిలోను నిన్ను ఆశీర్వదించునట్లు మూడేసి
సంవత్సరముల కొకసారి, ఆ యేట నీకు కలిగిన పంటలో పదియవ వంతంతయు బయటికి తెచ్చి నీ యింట ఉంచవలెను. 29 అప్పుడు
నీ మధ్యను పాలైనను స్వాస్థమైనను లేని లేవీయులును, నీ యింటనున్న పరదేశులును, తండ్రిలేనివారును, విధవరాండ్రును వచ్చి
భోజనముచేసి తృప్తిపొందుదురు.

***Respecting the application of tithes.*** 14:22 Thou shalt truly tithe all the increase of thy seed, that the field bringeth forth year by year. 14:23 And thou shalt eat before the LORD thy God, in the place which he shall choose to place his name there, the tithe of thy corn, of thy wine, and of thine oil, and the firstlings of thy herds and of thy flocks; that thou mayest learn to fear the LORD thy God always. 14:24 And if the way be too long for thee, so that thou art not able to carry it; *or* if the place be too far from thee, which the LORD thy God shall choose to set his name there, when the LORD thy God hath blessed thee: 14:25 Then shalt thou turn *it* into money, and bind up the money in thine hand, and shalt go unto the place which the LORD thy God shall choose: 14:26 And thou shalt bestow that money for whatsoever thy soul lusteth after, for oxen, or for sheep, or for wine, or for strong drink, or for whatsoever thy soul desireth: and thou shalt eat there before the LORD thy God, and thou shalt rejoice, thou, and thine household, 14:27 And the Levite that *is* within thy gates; thou shalt not forsake him; for he hath no part nor inheritance with thee. 14:28 At the end of three years thou shalt bring forth all the tithe of thine increase the same year, and shalt lay *it* up within thy gates: 14:29 And the Levite, (because he hath no part nor inheritance with thee,) and the stranger, and the fatherless, and the widow, which *are* within thy gates, shall come, and shall eat and be satisfied; that the LORD thy God may bless thee in all the work of thine hand which thou doest.